జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 15 ఆగస్టు 2026 | సంపుటి : 17 | సంచిక :25 | పేజీలు : 8 వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పుర్నిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# తిరంగా.. దేశభక్తి ప్రతీక





జాతీయ జెండాల రెపరెపలు.. దేశభక్తి నినాదాలతో చేవెళ్లలో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మున్నూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా'ర్యాలీలో విద్యార్థులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. తిరంగా దేశ స్వాతంత్ర్యం, గౌరవం, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముకని, విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, జాతీయ భావనలను పెంపొందించాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం మాట్లాడుతూ.. దేశం పట్ల గౌరవం, జాతీయ ఐక్యతను పెంపొందించేందుకు 'హర్ ఘర్ తిరంగా' వంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.

## చెరువుల అభివృద్ధిని పరిశీలించిన హైడ్రా కమిషనర్



వాటర్ లాగింగ్ పాయింట్లలో చేపట్టిన పనుల తనిఖీ

హైడ్రా, మున్సిపల్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటన

## అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



హాజీపూర్‌లో వైభవంగా ప్రతిష్ఠాపన.. పెద్ద ఎత్తున బోనాలు సమర్పించిన మహిళలు

అమ్మవార్ల విగ్రహాల దాత హాజీపూర్ మాజీ సర్పంచ్ ఒంగోన్ బాయి శ్రీనివాస్

హాజీపూర్ సర్పంచ్ కావాలి సుజాత రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ



# చెరువుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

కాముని చెరువులో గుర్రపు డెక్క తొలగించే ప్రక్రియను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, ఆగష్టు 14 (ప్రజా జ్యోతి)** చెరువుల పరిరక్షణ ప్రతి ఒక్కరిపై ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని కాముని చెరువులో చేపట్టిన గుర్రపు డెక్క తొలగింపు ప్రక్రియను స్థానిక నాయకులతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శు క్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరికీ ఉపయోగపడేలా చెరువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. గుర్రపు డెక్క నిర్మూలన ద్వారా నీటి కాలుష్యాన్ని నివారించవచ్చు అన్నారు. అదేవిధంగా చెరువులలో ఎలాంటి చెత్తాచెదారం వేయకుండా చెరువును కాపాడుకోవాలని అన్నారు. చెరువులో నీళ్లు నిలువ ఉండడం వల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భ జలాలు నిండుగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సుష్మా రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్, నాయకులు గణేష్ గుప్తా, రాచమల్ల సిద్దేశ్వర్, మహేందర్ రెడ్డి, చెన్నం అశోక్, జహంగీర్ ఖాన్, మైలారం సులోచన, జగన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్, మల్లారెడ్డి, కర్ణాకర్ గౌడ్, మురళి యాదవ్, తాజ్ బాబా, జిహెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తొండుపల్లి డ్రై ఫ్రూట్స్ షాపులో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

నాణ్యతలేని సరుకులు విక్రయిస్తున్నట్లు గుర్తింపు

వివిధ రకాల డ్రై ఫుడ్స్, ఆహార పదార్థాల శాంపిల్స్ సేకరణ

నాణ్యతలేని ఆహార పదార్థాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

శంషాబాద్ సర్కిల్ ఫుడ్ ఇన్స్పెక్టర్ దైవనిధి

అజ్వున్ డేట్స్, నట్స్ షాపు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

పెద్ద షాపూర్ తాండకు చెందిన రాము నాయక్







**రాజేంద్రనగర్, ఆగష్టు 14 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శంషాబాద్ జిహెచ్ఎంసి సర్కిల్ తొండుపల్లిలో ఉన్న అజ్వున్ డేట్స్, నట్స్ షాపులో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు నిర్వహించారు. కిస్మిస్, లవంగాలు నాసిరకంగా ఉన్నాయంటూ రాము నాయక్ అనే కస్టమర్ ఫిర్యాదు మేరకు అధికారులు రంగంలోకి దిగారు. శంషాబాద్ ఫుడ్ ఇన్స్పెక్టర్ దేవానిధి షాప్ పై దాడులు నిర్వహించి స్టాక్ మొత్తాన్ని పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా షాపులోని వివిధ రకాల డ్రై ఫ్రూట్స్, నట్స్, మరియు ఇతర ఆహార పదార్థాల నుంచి శాంపుల్స్ సేకరించారు. ప్యాకేజింగ్ తేదీ, ఎక్స్పైరీ తేదీ, లైసెన్స్ వివరాలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఫుడ్ ఇన్స్పెక్టర్ దేవానిధి మాట్లాడుతూ సేకరించిన శాంపుల్స్ ను ల్యాబ్కు పంపించి పూర్తి నివేదిక వచ్చిన తర్వాత నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాణ్యత లేని ఆహార పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వినియోగదారులు కూడా కొనుగోలు చేసే ముందు ఉత్పత్తి తేదీ నాణ్యతను పరిశీలించాలని సూచించారు. కస్టమర్ రాము నాయక్ మాట్లాడుతూ తాను దాదాపు 6 నెలల నుండి షాపులో వివిధ రకాల డ్రై ఫ్రూట్స నట్స్ కొనుగోలు చేస్తున్నానని తెలిపారు. ఈరోజు కిస్మిస్ నీళ్లలో వేయగా కలర్లో మార్పు వచ్చిందని ఆరోపించారు. నాణ్యత పై అనుమానం రావడంతో విషయం తెలుసుకోవడానికి షాపుకు వెళ్లి అడిగినట్లు చెప్పారు. కానీ షాపు మేనేజర్ సరైన సమాధానం ఇవ్వకుండా పొంతన లేని సమాధానాలు చెప్పడమే కాకుండా తిరిగి తనపైనే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని బెదిరించాడని రాము నాయక్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఆరు నెలలుగా రెగ్యులర్ కస్టమర్ గా ఉన్న తనను ఇలా బెదిరించడం సరికాదని అన్నారు. కల్తీ ఉందేమోనని అనుమానంతో ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశానని హెచ్చరించారు. షాపు నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# యండమూరి లేఅవుట్లో ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 14 ప్రజా జ్యోతి** గాజులరామారం యండమూరి లేఅవుట్ కాలనీ వాసుల ఆరోగ్య పరిరక్షణకు మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో శు క్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. యండమూరి లేఅవుట్ కమిటీ హాలులో నిర్వహించిన ఈ శిబిరంలో కాలనీ వాసులు, మహిళలు, వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.కాలనీ ప్రెసిడెంట్ జి. సుమన్ రెడ్డి, అడ్వకేట్ శివానంద, తెలంగాణ సాయన్న, కస్తూరి బాలరాజు, దాసారం లక్ష్మణ్ (ఎస్సీ సెల్ ప్రెసిడెంట్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్, గైనకాలజీ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు సేవలందించారు. రోగులను పరీక్షించి ఆరోగ్య సంబంధిత సూచనలు, సలహాలు అందించారు.శిబిరంలో భాగంగా రక్తపోటు, మధుమేహం తదితర ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య సమస్యలు గుర్తించిన వారికి తదుపరి చికిత్స కోసం ఆసుపత్రిని సంప్రదించాలని వైద్యులు సూచించారు. అలాగే ప్రభుత్వ ఆరోగ్య పథకాల ద్వారా అందుబాటులో ఉన్న వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య బృందాన్ని కాలనీ కమిటీ సభ్యులు అభినందించారు.కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు, ఆసుపత్రి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేస్తున్న బీజేపీని గద్దెదించుదాం

సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్.





**కుత్బుల్లాపూర్ ఆగష్టు 14(ప్రజా జ్యోతి )** సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా నేడు సిపిఐ ప్రచార యాత్ర లో భాగంగా షాపూర్ నగర్ బస్ స్టాప్ వద్ద ముగింపు సభ సిపిఐ కుత్బుల్లాపూర్ సమితి తరపున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎండి యూసఫ్ పాల్గొని బిజెపి అధికారంలోకి వచ్చాక కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ బ్రిటిష్ పాలనలో పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను రద్దుచేసి కార్పొరేట్ పెట్టుబడిదారీ యాజమాన్యాలకు ఉపయోగపడే విధంగా కార్మిక నూతన లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని దీనివల్ల కార్మికులు సమ్మెహక్కును ఉద్యోగ భద్రతను కనీస వేతనాల హక్కులను ప్రమాదవశాత్తు బీమా పొందే హక్కును సంఘాలను స్థాపించిన హక్కులను కోల్పోయిందని పైకి మంచిగా కనిపించినప్పటికీ లోపలి సారమంతా యాజమాన్యాలకు ఉపయోగపడే విధంగా బిజెపి నరేంద్ర మోడీ చేసి వ్యాపారస్తులకు తమ భక్తిని చాటాయని విమర్శించారు. అంతేకాకుండా నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తానని హామీ ఇచ్చి ధరలను తగ్గించకుండా ధరలను విపరీతంగా పెంచి ప్రజలను ఆర్థిక ఇబ్బందులకు నెట్టిన బిజెపి నరేంద్ర మోడీ శ్రీరాముడి పేరుతో హిందూ పేరుతో ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నించారని కానీ అయోధ్య రామాలయంలో జరిగిన దొంగతనాన్నీ చూసి ప్రజలు బిజెపి మరియు మోడీ యొక్క అసలు రూపాన్ని తెలుసుకున్నారని అందుకే నరేంద్ర మోడీ మరియు అమిత్యాలు పార్లమెంట్కు రాకుండా ప్రజలకు భయపడి దూరంగా ఉన్నారని ఈ సంఘటనలను చూస్తే రానున్న రోజుల్లో బిజెపిని ప్రజలు ఊడగొట్టడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథి జిల్లా కార్యదర్శి ఉమామహేష్ పాల్గొని మాట్లాడుతూ బిజెపి మరియు నరేంద్ర మోడీ ఎన్నికల్లో వస్తున్న విజయాలను చూసి గర్వంతో తాము ఏమి చేసినా ప్రజలు తిరగబడరని నియంతృత్వ పోకడలకు పోయి అనేక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబించడం వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయి అంతిమంగా బిజెపికి వ్యతిరేకంగా పోరాడడం ప్రారంభించారని దానికి నిదర్శనమే ఢిల్లీలో జరిగిన విద్యార్థి ఉద్యమం అని అన్నారు విద్యార్థి ఉద్యమంతో దిగివచ్చిన బిజెపి నరేంద్ర మోడీ అయోధ్య రామాలయంలో జరిగిన దొంగతనాన్ని గురించి మాట్లాడట్లేదని ఇదే వారికి రాముని పైన దేవుని పైన హిందుత్వం పైన ఉన్న ప్రేమను చూపిస్తుందని విమర్శించారు. నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం విద్యార్థి యువజన కార్మిక వ్యతిరేక విధానాలతో పాటు దేవుని వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఇదే వారి ఓటమికి నాంది అని ప్రజలు చైతన్యవంతులు అవుతున్నారని వచ్చే ఎన్నికల్లో బిజెపికి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధమయ్యారని దాన్ని సిపిఐ నాయకత్వం మరియు కార్యకర్తలు గ్రహించి తమ ప్రచారాలను మరింతగా పెంచడానికి దేశవ్యాప్తంగా ఈ ప్రచార యాత్రలను ప్రారంభించింది అని అన్నారు ఈ ప్రచార యాత్రలో దేశంలోని అన్ని రాష్ట్రాలు మరియు జిల్లాల్లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమానికి ఏ మండల కార్యదర్శి స్వామి అధ్యక్షత వహించగా సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు,జిల్లా కౌన్సిల్ సభ్యులు నర్సింహారెడ్డి,శాఖ కార్యదర్శి బక్కరి మల్లేష్,సిపిఐ నాయకులు శ్రీనివాస్,మల్లేష్ మహేందర్, రమేష్,ప్రసాద్ ాయక్,భీమేష్, కనకయ్య,రమేష్,కిష్టయ్య, వీరయ్య,మజ్జి గౌరీ,పవన్ భీమేష్,లతో పటు వందలాది కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్త ఇంట్లో ఆంజనేయులు గౌడ్ సంతోషంగా ఉండాలి

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

హాజరైన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్

నోబుల్ కాలనీలో గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**కొత్తూరు ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** కొత్త ఇంట్లో ఆంజనేయులు గౌడ్ సంతోషంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పేర్కొన్నారు.షాద్ నగర్ మున్సిపాలిటీ నోబుల్ కాలనీలో నవతెలంగాణ రిపోర్టర్ ఆంజనేయులు గౌడ్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, జర్నలిస్ట్ మధుసూదన్ గౌడ్ హాజరై నూతన గృహ యజమానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించి,వారి కొత్త ఇల్లు ఆనందం,ఐశ్వర్యం, సుఖసంతోషాలతో నిత్యం కళకళలాడాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్,డ్రైవర్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఫలితాలు ప్రకటించిన ఎన్.హెచ్.సీ ఫుడ్స్ లిమిటెడ్

**హైదరాబాద్, ఆగస్ట్ 14 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ గుర్తింపు పొందిన త్రీ-స్టార్ ఎక్స్పోర్ట్ హౌస్, ఆహార శుద్ధి సంస్థ ఎన్.హెచ్.సీ ఫుడ్స్ లిమిటెడ్ 2027 ఆర్థిక సంవత్సరం మొదటి త్రై త్రైమాసికంలో భారీ వృద్ధిని నమోదు చేసినట్లు ఎన్.హెచ్.సీ ఫుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ సత్యం శిరీష్చంద్ర జోషి శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఏకీకృత ఆదాయం 234.54 శాతం పెరిగి రూ.369.69 కోట్లకు, నిర్వహణ లాభం 512.43 శాతం పెరిగి రూ.21.29 కోట్లకు, ఏకీకృత లాభం 919.81 శాతం పెరిగి రూ.16.99 కోట్లకు చేరాయని తెలిపారు. బేసిక్ ఈపీఎస్ రూ.0.03 నుంచి రూ.0.26కు పెరిగిందన్నారు. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో విస్తరణతో పాటు ఉత్పత్తుల శ్రేణి, నిర్వహణ సామర్థ్యాలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ తాండూరు మండల నూతన కమిటి ఏర్పాటు

అధ్యక్షుడిగా మేకల అనిల్ మాదిగ ఏకగ్రీవం

వచ్చే నెల 9న చలో వరంగల్ ను విజయవంతం చేద్దాం





**తాండూరు ఆగస్టు 14 ప్రజా జ్యోతి :-** ఎమ్మార్పీఎస్ నాయకత్వంలో మాదిగలు ఆర్థికంగా రాజకీయంగా బలోపేతం చేసేలా ప్రోత్సహిస్తూ పోరాటాలు చేస్తామని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పిఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి గట్టగల్ల ప్రశాంత్ మాదిగ,జిల్లా మాజీ అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ సమక్షంలో శుక్రవారం రోజు పట్టణంలోని సమద్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ఎమ్మార్పీఎస్ సమీక్ష సమావేశంలో ఎమ్మార్పీఎస్ తాండూరు మండల అధ్యక్షుడు గా మేకల అనిల్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నాయకత్వంలో అందరూ సమిష్టిగా పనిచేసి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా వచ్చే నెల 9న చేపట్టిన చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు భారీ ఎత్తున కార్యకర్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జిన్ గుర్తి నర్సింలు, అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ బుడగజంగం వెంకటేష్ , అధికార ప్రతినిధి లంబడి మహేందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిలు స్పార్క్ అశోక్ మాదిగ, ఎం పరుశురాం మాదిగ, ఉప అధ్యక్షుడిలు సిద్ర హనుమంత్ మాదిగ,మెతరీ బాలేషు మాదిగ, కె వెంకట్ మాదిగ,కోశాధికారి ఎర్ర బాలరాజు మాదిగ, కార్యదర్శిలు ఆమని ఉషనప్ప మాదిగ, పుర్రె రాజు మాదిగ, చెందు మాదిగ, సహాయ కార్యదర్శిలు మంతటి రాజు మాదిగ, బాలు మాదిగ,తదితరులు ఉన్నారు.

# ఐటీఎల్ తదుపరి గ్లోబల్ ఆర్ అండ్ డి అధ్యాయానికి గ్రేటర్ నోయిడాలో శ్రీకారం



హైదరాబాద్ భారతదేశంలోని నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ మరియు ప్రముఖ సోనాలికా ట్రాక్టర్స్ యజమాని ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్, ఉత్తరప్రదేశ్లోని గ్రేటర్ నోయిడాలో 25 ఎకరాల విస్తీర్ణంలో కొత్త గ్లోబల్ రీసెర్చ్ ఒ డెవలప్మెంట్ సెంటర్ను ఏర్పాటు చేయడానికి సిద్ధమైంది. ఈ అభివృద్ధి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ లక్నోలో ఐటిఎల్ యాజమాన్యంతో సమావేశమైన అనంతరం చోటుచేసుకుంది. ఐటిఎల్ ప్రతిపాదించిన ఈ కొత్త గ్లోబల్ ఆర్ అండ్ డి సెంటర్ భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన సాంకేతికతలు మరియు రైతు-కేంద్రిత ఆవిష్కరణలను అభివృద్ధి చేసే ప్రపంచస్థాయి ఆధునిక ఇంజినీరింగ్ కేంద్రంగా రూపుదిద్దుకోనుంది. ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ సంయుక్త మేనేజింగ్ డైరెక్టర్ రమణ్ మిట్టల్ మాట్లాడుతూ, “ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ని కలుసుకుని, గ్రేటర్ నోయిడాలో 25 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న ఐటిఎల్ కొత్త గ్లోబల్ ఆర్ అండ్ డి సదుపాయం గురించి మా దృష్టిని పంచుకోవడం మాకు గౌరవంగా అనిపించింది. ఇది ఐటిఎల్ లో వ్యవసాయ ఆవిష్కరణల తదుపరి దశను రూపొందించే దిశగా ఒక కీలక ముందడుగు. వ్యాపార వాతావరణం అభివృద్ధి చెందేందుకు ఆయన అందించిన ప్రోత్సాహం, విశ్వాసం మరియు స్ఫూర్తిదాయక నాయకత్వానికి మేము హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాము అన్నారు.

# యండమూరి లేఅవుట్‌లో ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి):** గాజులరామారం పరిధిలోని యండమూరి లేఅవుట్‌లో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి కాలనీ వాసుల నుంచి విశేష స్పందన లభించింది. యండమూరి లేఅవుట్ కమిటీ హాలులో నిర్వహించిన ఈ శిబిరంలో మహిళలు, వృద్ధులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు. శిబిరంలో జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్, గైనకాలజీ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు సేవలందించారు. రోగులను పరీక్షించి ఆరోగ్య పరిస్థితులను అంచనా వేసి తగిన సూచనలు, సలహాలు అందజేశారు. రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్) తదితర ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే తదుపరి వైద్య చికిత్స అవసరమైన వారికి ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ప్రభుత్వ ఆరోగ్య పథకాల ద్వారా లభించే వైద్య సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో యండమూరి లేఅవుట్ కాలనీ ప్రెసిడెంట్ జి. సుమన్ రెడ్డి, అడ్వకేట్ శివానంద, తెలంగాణ సాయన్న, కస్తూరి బాలరాజు, దాసారం లక్ష్మణ్ (ఎస్సీ సెల్ ప్రెసిడెంట్), కాలనీ కమిటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు, మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు, ప్రతినిధులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బోనాల జాతరను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్

బాలంరాయిలో శ్రీదేవి దండుమారమ్మ ఆలయం, అంబేద్కర్ నగర్‌లోని సీతల పోచమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు



**బోయిన్ పల్లి, ఆగస్టు 14.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు పరిధిలో బోనాల జాతరను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ సూచించారు. శుక్రవారం బాలంరాయిలోని శ్రీదేవి దండుమారమ్మ ఆలయం, అంబేద్కర్ నగర్‌లోని సీతల పోచమ్మ ఆలయాలను ఆయన సందర్శించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాలు సమర్పించేందుకు ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీలు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జంపన ప్రతాప్ సూచించారు. భక్తుల రద్దీ దృష్ట్యా తాగునీరు, పారిశుద్ధ్యం, క్యూలైన్లు తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అనంతరం బోనాల జాతర నిర్వహణకు తన వంతు సహాయంగా నగదు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దాల్ రాజు, శంకర్, శ్రీనివాస్, సన్నీ, చిన్నరాజు, జగదీష్, సంతోష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ -2026 కార్యక్రమంలో బి ఎల్ ఏ లు, సీనియర్ నాయకులకు ఘన సన్మానం



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 14(ప్రజా జ్యోతి )** ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గ, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సూచనల మేరకు బహదూర్‌పల్లి పరిధిలోని లిమేకల వెంకటేశం ఫంక్షన్ హాల్‌లో ఎస్ ఐ ఆర్ –2026 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిదుండిగల్, బౌరంపేట్, బహదూర్‌పల్లి డివిజన్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ లు, సీనియర్ నాయకులు మరియు డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కో–ఆర్డినేటర్ ఏ.పీ. మిథున్ రెడ్డి , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ , మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి , స్టేట్ ప్రోటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి , డీసీసీ కమిటీ సభ్యులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఆర్ –2026 కార్యక్రమంలో అంకితభావంతో పనిచేసిన బి ఎల్ ఏ లు, సీనియర్ నాయకులు మరియు డివిజన్ అధ్యక్షులను ఘనంగా సన్మానించి, వారి సేవలను అభినందించారు. నాయకులు మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ –2026 కార్యక్రమంలో బూత్ స్థాయిలో బి ఎల్ ఏ లు, నాయకులు మరియు కార్యకర్తలు చేసిన కృషి అభినందనీయమని తెలిపారు. ఓటర్ల వివరాల పరిశీలన, అర్హులైన ఓటర్లకు సంబంధించిన ప్రక్రియలో బాధ్యతాయుతంగా పనిచేసిన ప్రతి ఒక్కరికీ శుభాభినందనలు తెలియజేశారు. అదేవిధంగా రానున్న రోజుల్లో కూడా ఇదే నిబద్ధత, సమన్వయం మరియు అంకితభావంతో పనిచేస్తూ, అర్హులైన కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తలు, బి ఎల్ ఏ లు, డివిజన్ నాయకులు మరియు సీనియర్ నాయకుల సమన్వయంతో ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే దిశగా సమష్టిగా ముందుకు సాగాలని సూచించారు.

# శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ వేడుకల్లో సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు14(ప్రజాజ్యోతి)** హయత్ నగర్ కుంట్లూరు రోడ్డు లోని శుభోదయ కాలనీలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ మునిరాజు కళ్యాణ మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు, శుభోదయ కాలనీ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షురాలు సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి విచ్చేసి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అమ్మవారి కళ్యాణ మహోత్సవ వేడుకలకు భక్తులు భారీగా తరలిరావడం అమ్మవారి మహిమకు నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాన్ని కనుల పండుగ నిర్వహించిన నిర్వాహకులను ఆమె అభినందించారు.

# మన్సురాబాద్ లో ఘనంగా ఏ.ఎన్ మొబైల్స్ గ్రాండ్ ఓపెనింగ్

మొబైల్స్ విక్రయాలు, సర్వీసులు, యాక్సెసరీస్ ఒకే చోట




**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు14(ప్రజాజ్యోతి)** ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని మన్సురాబాద్ డివిజన్ లో శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసిన ఏ ఎన్ మొబైల్స్ షోరూమ్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామెల్, పోలీస్ ఇన్స్పెక్టర్ అంజపల్లి నాగమల్లు విచ్చేసి షోరూం నిర్వాహకులు పాలడుగు రమా ఉపేందర్ లతో కలిసి ఘనంగా ప్రారంభించారు. మొబైల్ ఫోన్ల విక్రయాలు, సర్వీసులు, వివిధ రకాల యాక్సెసరీస్ అందుబాటులో ఉండేలా షోరూమ్‌ను ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ వినియోగదారులకు అందుబాటులో ఉంటూ అన్ని రకాల సేవలను నాణ్యత తో వినియోగదారులకు అందిస్తూ వారి మన్ననలు అందుకోవాలని అన్నారు. మనసురాబాద్ హయత్ నగర్ పరిసర ప్రాంతాల కస్టమర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పాలడుగు రమ ఉపేందర్ మాట్లాడుతూ వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన మొబైల్ ఫోన్లు, యాక్సెసరీస్‌తో పాటు విశ్వసనీయమైన సర్వీసులను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. వినియోగదారులకు అందుబాటులో ఉండే ధరల్లో ఉత్పత్తులను అందిస్తూ, మెరుగైన సేవలతో వారి ఆదరణ పొందేందుకు కృషి చేస్తామన్నారు. షోరూమ్ ప్రారంభోత్సవానికి జనం మీడియా ఫౌండర్ ప్రవీణ్ కుమార్ పాలడుగు, మద్దిరాల మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకన్న యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు తుంగతుర్తి పచ్చిపాల సుమతి, స్నేహితులు, శ్రేయోభిలాషులు హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ప్రారంభమైన ఏ ఎన్ మొబైల్స్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# అపురూప జంట వార్డు సభ్యురాలు పవిత్ర జయేందర్ రెడ్డికి పెళ్లిరోజు శుభాకాంక్షలు

మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి



**కొత్తూరు ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండల పరిధిలోని గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు పవిత్ర జయేందర్ రెడ్డి పెళ్లిరోజు సందర్భంగా మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పవిత్ర జయేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ..పవిత్ర జయేందర్ రెడ్డి దంపతులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు కూడా దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పిన్నింటి హరిత మధుసూదన్ రెడ్డి, వార్డు సభ్యులు స్వాతి రాజేష్, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫరూక్‌నగర్ సింగిల్ విండో నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరణ

చైర్మన్‌గా చల్లా శ్రీకాంత్ రెడ్డి.. వైస్ చైర్మన్‌గా తుపాకుల శేఖర్ బాధ్యతలు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన నూతన పాలకవర్గం

**షాద్ నగర్, ఆగస్టు 14(ప్రజాజ్యోతి):** ఫరూక్‌నగర్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్)కు నూతన పాలకవర్గం ఎన్నికయింది. సింగిల్ విండో చైర్మన్‌గా సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా తుపాకుల శేఖర్ ఎంపికయ్యారు. నూతనంగా ఎంపికైన చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు డైరెక్టర్లు గురువారం షాద్‌నగర్‌లోని పిఎసిఎస్ కార్యాలయంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. డైరెక్టర్లుగా నాగి సాయిలు, జి. వినాయక్, ఎస్. లక్ష్మీకాంత్ రెడ్డి, లింగారం అమృత యాదయ్య, సి. రత్నమ్మ పెంటయ్య, ఎల్. రఘుగౌడ్, సి. శ్రీధర్ రెడ్డి, అంబటి విజయ్ కుమార్, దాస్య నాయక్, హైదర్ గోరి, వి. రాకేష్ రెడ్డి తదితరులు నియమితులయ్యారు. దీంతో ఫరూక్‌నగర్ మండల సింగిల్ విండోకు నూతన పాలకవర్గం కొలువుదీరింది. అసిస్టెంట్ రిజిస్ట్రార్ సి. సరస్వతమ్మ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించింది. ఈ సందర్భంగా చైర్మన్ చల్లా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పిఎసిఎస్ ద్వారా రైతులకు మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. రైతులకు అందుబాటులో ఉంటూ సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి చేసేలా నూతన పాలకవర్గం సమష్టిగా పనిచేస్తుందని పేర్కొన్నారు. నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ సెక్రటరీ కె. రఘునందన్, కంప్యూటర్ ఆపరేటర్ ఎం. రమాదేవి, సిబ్బంది ఏ. బ్రహ్మం, పి. జంగయ్య, బి. హరికృష్ణ, ఎం.డి. అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ స్కూల్‌లో 'పీఎం శ్రీ' నిధులపై తనిఖీ

రికార్డులు.. బిల్లులు.. రిజిస్టర్ల పరిశీలన

అవకతవకలు రుజువైతే కఠిన చర్యలు

ఎంఈఓ ఎల్.పురందాస్



**చేవెళ్ల ఆగస్టు 14(ప్రజా జ్యోతి):** జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు చేవెళ్ల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌ను మండల విద్యాధికారి ఎల్.పురందాస్ బృందం తనిఖీ చేసింది. పీఎం శ్రీ నిధుల దుర్వినియోగంపై వచ్చిన కథనాల నేపథ్యంలో పాఠశాలలోని రికార్డులు, రిజిస్టర్లు, నిధుల ఖర్చుకు సంబంధించిన బిల్లులు, ఇతర పత్రాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. నిధుల వినియోగానికి సంబంధించిన వివరాలను పరిశీలించిన అనంతరం తనిఖీ నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని ఎంఈఓ తెలిపారు. నిధుల వినియోగంలో అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. తనిఖీలో అంతారం ప్రధానోపాధ్యాయుడు రామారావుతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల పోరాటానికి ఫలితం..

## నర్సిములు భూమి వివాదంపై ఎస్పీ జోక్యం

### ఎస్పీ హామీలతో ముట్టడి వాయిదా

### దళిత రైతు భూమి వివాదంపై చర్యలకు హామీ -- ఎస్సైపై విచారణ, భూమి సర్వే, కేసు రద్దుపై స్పష్టత







**పరిగి, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):** పూడూర్ మండలం సోమన్‌గుర్తి గ్రామానికి చెందిన దళిత రైతు జైదుపల్లి నర్సిములు భూమి వివాదంలో న్యాయం చేయాలని, చన్‌గోముల్ ఎస్సై భరత్ కుమార్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు చేపట్టిన ఉద్యమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా స్పందించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ప్రజా సంఘాల నాయకులను చర్చలకు ఆహ్వానించి వారి అభ్యర్థనలు, ఫిర్యాదులను వినిపించారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం. వెంకటయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, టీఎస్‌ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ వాహబ్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్రయ్యతో పాటు పలువురు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో నాయకులు దళిత రైతు జైదుపల్లి నర్సిములు ఎదుర్కొంటున్న సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. తన భూమిపై ఆక్రమణ జరుగుతోందని బాధితుడు ఫిర్యాదు చేసినప్పటికీ, అతనిపైనే తిరిగి కేసు నమోదు చేయడం, భూమి హద్దులను నిర్ధారించేందుకు ఇప్పటివరకు అధికారిక సర్వే నిర్వహించకపోవడం, అలాగే ఎస్సై భరత్ కుమార్ రెడ్డిపై వచ్చిన ఆరోపణలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వంటి అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై భరత్ కుమార్ రెడ్డిపై వచ్చిన ఆరోపణలపై ఇప్పటికే విచారణ కొనసాగుతోందని, పూర్తి స్థాయిలో దర్యాప్తు నిర్వహించి ఆరోపణలు నిజమని తేలితే శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. అదేవిధంగా, జైదుపల్లి నర్సిములు భూమికి సంబంధించి అధికారిక సర్వేను తక్షణమే పూర్తి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. సర్వేలో భూమి ఆక్రమణకు గురైనట్లు తేలితే ఏస్ టైర్స్ కంపెనీపై చట్టప్రకారం కేసు నమోదు చేస్తామని అన్నారు. అలాగే బాధితుడి భూమిలో ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రీకాస్ట్ ఫెన్సింగ్‌ను తొలగిస్తామని స్పష్టం చేశారు. దళిత రైతు జైదుపల్లి నర్సిములుపై నమోదు చేసిన తప్పుడు కేసును రద్దు చేస్తామని ఎస్పీ హామీ ఇచ్చినట్లు ప్రజా సంఘాల నాయకులు వెల్లడించారు. ప్రజా సంఘాలు సమర్పించిన మెమోరాండంలో ప్రస్తావించిన ఇతర అంశాలపై కూడా తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ పేర్కొన్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ స్వయంగా చర్చలకు పిలిచి ప్రధాన డిమాండ్లపై స్పష్టమైన హామీలు ఇవ్వడంతో ఆగస్టు 17న నిర్వహించాల్సిన జిల్లా ఎస్పీ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రజా సంఘాల నాయకులు ప్రకటించారు. అయితే ఇది ఉద్యమ విరమణ కాదని, ఎస్పీ ఇచ్చిన హామీల అమలుకు అవకాశం కల్పించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. ఎస్పీ ఇచ్చిన హామీలు అమలుకాకపోతే భవిష్యత్తులో మరింత ఉధృతంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నాయకులు తెలిపారు. ఎస్సైపై విచారణ పూర్తి చేసి చర్యలు తీసుకోవడం, నర్సిములుపై కేసు రద్దు చేయడం, భూమి సర్వే పూర్తి చేసి ఆక్రమణ నిర్ధారణ అయితే ఏస్ టైర్స్ కంపెనీపై కేసు నమోదు చేయడం, ఫెన్సింగ్ తొలగించడం వంటి హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. దళిత రైతు జైదుపల్లి నర్సిములుకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు బాధితుడి పక్షాన ప్రజా సంఘాల పోరాటం నిరంతరంగా కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

# చేగూరులో నూతన మంచినీటి శుద్ధి కేంద్రం ప్రారంభించిన సర్పంచ్ మంకాల శ్రీశైలం

### హాజరైన కొత్తూరు ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్



**కొత్తూరు ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామ పంచాయతీ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి శుద్ధి కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం ప్రారంభించారు. గ్రామ పంచాయతీ పరిధిలో సామాజిక కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్పంచ్ మంకాల శ్రీశైలం సహకారంతో ఈ వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తూరు ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ యం. శివశంకర్ గౌడ్ హాజరయ్యారు. చేగూరు సింగిల్ విండో చైర్మన్ పసుల బుచ్చయ్య, ఉప సర్పంచ్ ఆవుల మంద శివశంకర్, ఉమ్మడి చేగూరు గ్రామాల సర్పంచులు గొల్లపల్లి అశోక్, బుగ్గ సాలయ్య, సట్లపల్లి గోవింద్ గౌడ్, మాజీ సర్పంచ్ గుర్రాజరావు పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు, షాద్‌నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరూర్ సతీష్, చేగూరు సింగిల్ విండో డైరెక్టర్లు గుండాల సాములయ్య, అన్నారం నరసింహ గౌడ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జంపన ప్రతాప్‌కు ఘనంగా ముందస్తు జన్మదిన వేడుకలు



**బోయినపల్లి, ఆగస్టు14(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంపన ప్రతాప్ జన్మదిన వేడుకలను ఒకరోజు ముందుగానే బోయినపల్లి ప్లేగ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్, కంటోన్మెంట్ బోర్డు స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు జంపన ప్రతాప్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో రెజ్లింగ్ కోచ్ సాయిబాబా యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు కరణ్‌సింగ్, యాదగిరి, హరికృష్ణ, ముద్దం రాజు, సురేష్, సత్యనారాయణ, మధు తదితరులు పాల్గొన్నారు.

# తిరంగా.. దేశభక్తి ప్రతీక

## చేవెళ్లలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా ర్యాలీ'

### ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేయాలి

### ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి






**చేవెళ్ల ఆగస్టు 14(ప్రజా జ్యోతి):** జాతీయ జెండాల రెపరెపలు.. దేశభక్తి నినాదాలతో చేవెళ్లలో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మున్నూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా'ర్యాలీలో విద్యార్థులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. తిరంగా దేశ స్వాతంత్ర్యం, గౌరవం, ఐక్యతకు ప్రతీక అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముకని, విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, జాతీయ భావనలను పెంపొందించాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం మాట్లాడుతూ.. దేశం పట్ల గౌరవం, జాతీయ ఐక్యతను పెంపొందించేందుకు 'హర్ ఘర్ తిరంగా' వంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కంజర్ల ప్రకాష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు పడమటి మమతా మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు అత్తెల్లి మనీష అనంత్‌రెడ్డి, కరికే మీనాక్షి సత్యనారాయణ, పెద్దోళ్ల దయాకర్, సర్పంచులు భాగ్య శేఖర్ గౌడ్, పులు మామిడి అశోక్, బీజేపీ సీనియర్ నాయకులు అంజనేయులు, కుంచం శ్రీనివాస్, శర్వలింగం, మాణిక్య రెడ్డి, కుమార్ గౌడ్, కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, ఇంద్రసేన రెడ్డి, అశోక్, వెంకట్ రెడ్డి, అల్లాడ శ్రీనివాస్ రెడ్డి చేగురి ప్రవీణ్ రెడ్డి , పత్తి సత్యనారాయణ, శ్రీకాంత్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి బురన్ విట్టలయ్య, నాగరాజు ఒడ్డే గణేష్ ,శ్రీనివాస్ రెడ్డి జయసింహ, శివ కుమార్, నగేష్, కె మహేందర్ , ఎస్ కృష్ణ రెడ్డి ,బీరప్ప, ఉమ శంకర్, రవి, తెలుగు శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, ప్రవీణ్ చారి, జి మధుసూదన్ రెడ్డి శ్రీకాంత్, శ్రీనివాస్, అభిలాష్ చంద్రయ్య, గోవర్ధన్, కృష్ణ, సంజీవరెడ్డి, మధుమోహన్ రెడ్డి ధనుష్ రెడ్డి, సందీప్ గౌడ్, కృష్ణ రెడ్డి, కృష్ణ, పాగా వెంకటేష్, కేశపల్లి మహేందర్, రమేష్, విసు అఖిల్ నరేష్ ఎబివిపి నాయకులు మహిపాల్ హరి వివేక్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం.. పచ్చదనం పెంచుదాం

### నాంచేరి గ్రామ సర్పంచ్ అశోక్

### నాంచేరి, ఇంద్రారెడ్డినగర్‌లో హరిత కార్యక్రమం



**చేవెళ్ల ఆగస్టు 14(ప్రజా జ్యోతి):** స్వాతంత్య దినోత్సవ సందర్భంగా నాంచేరి, ఇంద్రారెడ్డినగర్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ పులుమామిడి అశోక్, ఉప సర్పంచ్ కొత్తపల్లి పూర్ణచందర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని మొక్కలు నాటారు. గ్రామంలో పచ్చదనాన్ని పెంచడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు సూచించారు. మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని కోరారు. గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు.

# శుభోదయ కాలనీలో ఘనంగా శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ మునిరాజు కళ్యాణమహోత్సవం




**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు14(ప్రజాజ్యోతి)** ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ కుంట్లూరు రోడ్డులోని శుభోదయ కాలనీ లో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ మునిరాజు కళ్యాణ మహోత్సవ వేడుకలు శుభోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దొమ్మాటి సునీత గోపాల్, జనరల్ సెక్రెటరీ దుబ్బాక సతీష్, కోశాధికారి పున్న శ్రీనివాస్ ఆధ్వర్యంలో కనుల పండుగగా నిర్వహించడం జరిగింది. కళ్యాణ మహోత్సవ వేడుకలకు శుభోదయ కాలనీ తో పాటుగా పరిసర ప్రాంతాల భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్త సంద్రాన్ని తలపించింది. ఈ సందర్భంగా శుభోదయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ శుభోదయ కాలనీలో వెలసిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి,శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ తల్లి ఎంతో మహిమ కలిగిన దేవతలని, నిత్యం భక్తుల చేత విశేష పూజలు అందుకుంటూ ఉంటూ భక్తుల కోరికలను నెరవేరుస్తూ భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతుందన్నారు. అనంతరం కళ్యాణ మహోత్సవ వేడుకలకు విచ్చేసిన భక్తుల కోసం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, తెలంగాణ తెలుగు యువత మాజీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నగౌని రవీందర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ సామ ప్రభాకర్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో 240 అడుగుల త్రివర్ణ పతాక ర్యాలీ

### ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర

### ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి





**ఉప్పల్,ఆగస్టు14, ప్రజాజ్యోతి :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపుమేరకు, 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు ఆదేశానుసారం నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా అభియాన్లో భాగంగా శుక్రవారం బీజేపీ ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మర్నేని ఫణీంద్ర ఆధ్వర్యంలో 240 అడుగుల భారీ త్రివర్ణ పతాకంతో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు నేనావత్ రవినాయక్, ఎస్సీ మోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎనుముల మహేష్ కుమార్, బీజేపీ ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మర్నేని ఫణీంద్ర, ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు జాతీయ జెండాను ఊపి ర్యాలీని ఘనంగా ప్రారంభించారు. దేశభక్తి నినాదాలతో సాగిన ఈ ర్యాలీలో జాతీయ జెండాలు రెపరెపలాడగా, ఉప్పల్ ప్రాంతంలో దేశభక్తి వాతావరణం నెలకొంది. ఈ ర్యాలీలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, పదాధికారులు, బూత్ స్థాయి కార్యకర్తలు, సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, ఉప్పల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, ఉప్పల్ సీనియర్ సిటిజన్స్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు 900 మంది పాల్గొన్న ఈ భారీ ర్యాలీ ద్వారా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు,దేశభక్తి జాతీయ ఐక్యతను చాటిచెప్పారు.

# ఈనెల 17వ చలో ఇంద్ర పార్క్ కార్యక్రమంను విజయవంతం చేయాలి

**ఆటో అండ్ టాక్సీ డ్రైవర్ల సమస్యను పరిష్కారం కొరకు అందరూ కలిసి రావాలి**

**బిఎంఎస్ ఆటో అండ్ టాక్సీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చింతల నందకిషోర్**

**రాజేంద్రనగర్, ఆగష్టు 14 (ప్రజా జ్యోతి)** ఈనెల 17వ చలో ఇంద్ర పార్క్ కార్యక్రమంను విజయవంతం చేయాలని బిఎంఎస్ ఆటో అండ్ టాక్సీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చింతల నందకిషోర్ పిలుపునిచ్చారు. భారతీయ మజ్దూర్ సంఘ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన చలో ఇంద్ర పార్క్ ఆర్టీసీ క్రాస్ రోడ్ లో తలపెట్టిన భారీ ర్యాలీ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు శుక్రవారం శంషాబాద్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి బిఎంఎస్ ఆటో అండ్ టాక్సీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చింతల నందకిషోర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వెల్ఫర్స్ బోర్డ్ ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు కనీస వేతనం అన్ని నెలకు 30000 కు పెంచాలన్నారు. కాంట్రాక్టు ఫిక్స్ టర్మ్ కార్మికులను క్రమబద్ధీకరించాలన్నారు. కనీస ఈపీఎస్ పెన్షన్ 1000 నుండి 7500 పెంచాలని డిఏ మరియు వైద్య సదుపాయాలను కూడా కల్పించాలన్నారు. బోనస్ లెక్కింపు పరిమితిని 7000 నుంచి 18 వేలకు పెంచాలన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కనీస పనికి కనీస వేతనం కల్పించాలన్నారు.కార్మిక వ్యతిరేక నిబంధనలు లేబర్ కోర్సు నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.గ్రాటివిటీ పరిమితిని 40 లక్షలకు పెంచాలని, బ్యాంకింగ్ రోజుల పనివారాన్ని ప్రవేశ పెట్టాలన్నారు. మహాలక్ష్మి పథకం కింద సంవత్సరానికి 12 బయల రూపాయలు వెంటనే అమలు



చేయాలని, ఆటో మీటర్ కనీస చార్జీలు వెంటనే 50కి పెంచాలి అన్నారు. 17వ తారీఖున తలపెట్టిన చలో ఇంద్ర పార్క్ కార్యక్రమంలో ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ యూనియన్ నాయకులు డ్రైవర్లు ప్రతి ఒక్కరు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆటో అండ్ టాక్సీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి సయ్యద్,నాయకులు దాసిరెడ్డి, సలీం, రాజు, గౌస్, శివ, కృష్ణ తదితర పాల్గొన్నారు.

# సీనియారిటీ ఆధారంగా అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఎంఆర్ఓకు వినతి

**జర్నలిస్టులకు ఇళ్ల కేటాయింపు నిష్పక్షపాతంగా జరగాలి**

**కూకట్‌పల్లి ఎంఆర్ఓ అశోక్‌కుమార్‌కు వినతిపత్రం**

**అందజేస్తున్న సీనియర్ జర్నలిస్టులు కూకట్ పల్లి, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** :కూకట్‌పల్లి మండల పరిధిలో జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలని కోరుతూ సీనియర్ జర్నలిస్టులు మండల రెవెన్యూ అధికారి అశోక్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. ఇళ్ల స్థలాల కేటాయింపులో అర్హత, సీనియారిటీ, వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ నిర్వహించిన అనంతరం పారదర్శకంగా కేటాయింపులు చేపట్టాలని కోరారు. ఏ విధమైన రాజకీయ, వ్యక్తిగత లేదా ఇతర ప్రభావాలకు తావులేకుండా అర్హులైన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.సోమవారం మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ను కలిసి ఇదే విషయం పై వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు.

**సీనియారిటీ ఆధారంగా పరిశీలిస్తాం: ఎంఆర్ఓ**



వినతిపత్రాన్ని స్వీకరించిన ఎంఆర్ఓ అశోక్‌కుమార్ స్పందిస్తూ.. జర్నలిస్టులకు ఇళ్లు, ఇళ్ల స్థలాల కేటాయింపునకు సంబంధించిన అంశాలను నిబంధనల ప్రకారం పరిశీలిస్తామని తెలిపారు. అర్హత, సీనియారిటీ, క్షేత్రస్థాయి వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ప్రక్రియను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్హులైన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా సంబంధిత అంశాలను పరిశీలిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కట్టెల మల్లేష్, సి.హెచ్. రామారావు, మండపాక కళ్యాణ్ చక్రవర్తి, దాదె వెంకట్, ఎం.ఎస్. ఆనంద్‌రావు, అంబటి వెంకట్, జంగాల నాగార్జున, బి. శంకర్ పాల్గొన్నారు.

# మానవత సేవలో లైన్స్ క్లబ్ సేవలు ఆదర్శనీయం

**రక్తదానం చెయ్యండి ప్రాణదాతలుగా నిలవండి**

**ఎంపీ మల్లు రవి,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**తలకొండపల్లి,ఆగస్టు 14 (ప్రజాజ్యోతి)** రక్తదానం ఎంతో మంది ప్రాణాలను నిలబెడుతుందని,రక్తందానం చేసేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు పేర్కొన్నారు.తలకొండపల్లిలోని శతాబ్ది సిల్వర్ స్ప్రింగ్ గ్రౌండ్స్‌లో శుక్రవారం తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లయన్ కాసు శ్రీనివాస్ రెడ్డి మాతృమూర్తి కాసు సీతమ్మ దశదిన కర్మకు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై నాయకులతో కలిసి కాసు సీతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు.అనంతరం కాసు సీతమ్మ జ్ఞాపకార్థం లయన్ అంజి రెడ్డి ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సేవా కార్యక్రమానికి లయన్స్ క్లబ్ సభ్యులు నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది.లయన్,యువత, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.రక్తదానం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం,అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో ఉండేలా చేయడం లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమం మానవతా సేవకు ప్రతీకగా నిలిచింది.

**లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం: ఎంపీ మల్లు రవి**

నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ....రక్తదానం అత్యంత విలువైన మానవతా సేవని ఒకరి రక్తదానం మరొకరి ప్రాణాన్ని కాపాడేందుకు ఉపయోగపడుతుందన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో నిరంతరం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమైనవని ఆయన కొనియాడారు.సైన్స్ ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ, రక్తాన్ని కృత్రిమంగా ఎవరూ తయారు చేయలేరని, మనుషుల నుంచి మనిషికి అవసర మయ్యే ఒక విశ్వజనీనత అని గుర్తు చేశారుప్రజా సేవలో లయన్స్ క్లబ్ చేస్తున్న కృషి ప్రశంసనీయం” అని అన్నారు.

**ప్రజాసేవలో లయన్స్ క్లబ్ ముందంజ:**

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ...అన్నిదానాల కన్న రక్తదానం చాలా గొప్పదని ప్రజలకు అవసరమైన సమయంలో ముందుకు వచ్చి సేవ చేయడం లయన్స్ క్లబ్ ప్రత్యేకత అని అన్నారు.ఒకరు రక్తదానం చేయడం వల్ల మరికొంతమందికి స్ఫూర్తి కలిగిస్తుంది,ఆస్ఫూర్తి మరో వందల మంది ప్రాణాలు నిలబెట్టిడానికి పనికొస్తుందని ఆయన అన్నారురక్తదాన శిబిరాలతో పాటు వివిధ వైద్య,సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న లయన్స్ సభ్యుల కృషి అభినందనీయం అని పేర్కొన్నారు.

**లయన్స్ క్లబ్ ద్వారా ప్రజలకు ఎల్లప్పుడూ సేవలు అందిస్తాం**

లయన్ అంజి రెడ్డి మాట్లాడుతూ..రక్తదానం ద్వారా ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం లభించడం కంటే గొప్ప సేవ మరొకటి లేదన్నారు.ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు.కాసు సీతమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం ద్వారా ఆమె స్మృతిని సేవా కార్యక్రమంతో కొనసాగించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతానికి లయన్ అంజి రెడ్డి సమన్వయంతో కృషి చేసినట్లు పిఆర్ఓ పాషా తెలిపారు.ఈ రక్తదాన శిబిరంలో 40 మంది రక్తదానం చేసినట్లు పి ఆర్ ఓ లయన్ పాషా తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్ జంగయ్య, కొత్తపేట డిసిసిబి చైర్మన్ శ్రీధర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి,ఆమనగల్ బ్లాక్ అధ్యక్షులు యాట నరసింహా,పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రఘురాములు,తలకొండపల్లి మాజీ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి,ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్,ఆమనగల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివలింగం,బ్లాక్ స్థాయీ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,నాయకులు పయ్యావుల రమేష్ యాదవ్,భగవాన్ రెడ్డి,నరసింహారెడ్డి,పెరుమళ్ళ జంగయ్య,గుర్రం కేశవులు డేవిడ్,జుట్టు తిరుపతి ముదిరాజ్ రేణు రెడ్డి,ప్రదీప్ రెడ్డి,కాకి కృష్ణ,చెర్ల వెంకట్ రెడ్డి,మంగ్లీ రాములు,విజేందర్ రెడ్డి,బాల్రెడ్డి,రంగారెడ్డి,శ్రీనివాసమూర్తి,అజీజ్,అజీమ్,అరీఫ్,ఇంద్ర దకంటి రాఘవేందర్ గౌడ్,రాజేందర్ నాయక్,ఆయా గ్రామాల సర్పంచులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ ఆలయంలో అన్నదానం



**బోయినపల్లి, ఆగస్టు14 (ప్రజా జ్యోతి):** జయనగర్ చౌరస్తాలోని శ్రీదేవి నల్లపోచమ్మ ఆలయం వద్ద శ్రావణ మాసం తొలి శుక్రవారం సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు టి.ఎన్. మురారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. కార్యక్రమంలో అర్జున్‌తో పాటు బస్తీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా దుగ్గని శ్యామల జన్మదిన వేడుకలు




**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు14(ప్రజాజ్యోతి)** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుగ్గని శ్యామల జన్మదిన వేడుకలను శుక్రవారం మౌలాలిలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారులు, ఫోరం నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై శ్యామలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దుగ్గని శ్యామల కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం ఉద్యమకారులు ఆమెకు కేక్ తినిపించి ఆత్మీయంగా శు భాకాంక్షలు తెలియజేశారు. పలువురు నాయకులు శ్యామలకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో ఉద్యమకారుల పాత్రను గుర్తుచేసుకుంటూ పలువురు నాయకులు మాట్లాడారు. ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ తెలంగాణ సమాజం అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ఫోరం నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు.జన్మదిన వేడుకల సందర్భంగా మౌలాలిలో సందడి వాతావరణం నెలకొంది. ఉద్యమకారులు, నాయకులు, అభిమానుల మధ్య శ్యామల జన్మదిన వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. తన జన్మదినాన్ని పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ దుగ్గని శ్యామల కృతజ్ఞతలు తెలిపారు.

# భూ బాధితురాలికి అండగా నిలిచిన మాజీ ఎంపీపీ

**వెల్జాల్ లో 8వ రోజు బొజ్జమ్మ దీక్షకు బిఆర్ఎస్ నాయకుల మద్దతు**

**బొజ్జమ్మకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటాం**

**తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్**




**తలకొండపల్లి,ఆగస్టు 14 (ప్రజాజ్యోతి)** అక్రమ తమ భూ పట్టాను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామానికి చెందిన ఆయిల్ బొజ్జమ్మ శుక్రవారం 8వ రోజు దీక్ష కొనసాగించారు.సాగు నిమిత్తం శేఖర్ గౌడ్,రవి గౌడ్ లకు ఇచ్చిన భూమిని కొందరు అక్రమంగా తమ పేరిట పట్టా చేయించుకున్నారని బొజ్జమ్మ ఆరోపించారు.వెంటనే బాధితుల పేరిట పట్టా నమోదు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.దీక్షకు శుక్రవారం మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ సంఘీభావం తెలిపారు.అక్రమ పట్టాను రద్దు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని,న్యాయం జరిగే వరకు బొజ్జమ్మకు అండగా ఉంటామని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు.ఈ విషయంలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని బాధితురాలికి న్యాయం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యుడు ముజుబుర్ రెహమాన్,గ్రామ సర్పంచ్ వానరాసి రాములమ్మ తనయుడు వానరాసి వెంకటేష్, ఉపసర్పంచ్ శివ విజయ్ కుమార్,శేఖర్ యాదవ్,గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సుల్తాన్,టిఆర్ఎస్ రాష్ట్ర రక్షణ సేన మండల అధ్యక్షుడు వద్దే సాయి,అయిల్ రవి,బొమ్మ శంకరయ్య,లచ్చయ్య,అయిల్ ఆంజనేయులు,అయిల్ వెంకటేష్ గౌడ్,చీపిరి వెంకటయ్య,లింగం యాదవ్,యుగంధర్ గౌడ్,అభిలాష్ గౌడ్,నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# మైనేని ప్రసన్న జయంతి సందర్భంగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

**నేడు భాగ్యనగర్ కాలనీలో వైద్య శిబిరం**

**బసవతారకం ఆసుపత్రి వైద్య బృందంతో ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు**

**30 ఏళ్లు దాటిన మహిళలు, అనుమానాస్పద లక్షణాలు ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలి: రాహుల్ ప్రదీప్**





**కూకట్‌పల్లి, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** :క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన వైద్య చికిత్స పొందేలా ప్రోత్సహించేందుకు నేడు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సీనియర్ జర్నలిస్ట్, మైత్రి కన్‌స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ దాసరి రాహుల్ ప్రదీప్ తెలిపారు. తన మాతృమూర్తి మైనేని ప్రసన్న జయంతిని పురస్కరించుకుని ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమంగా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా మాతృమూర్తి జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలిపే ప్రయత్నంలో భాగంగానే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కూకట్‌పల్లి పరిధిలోని భాగ్యనగర్ కాలనీలో మత్రి గోల్డ్ అండ్ డైమండ్స్ వెనుక భాగంలో ఈ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహించనున్నారు. నేడు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుంది. ప్రతిష్ఠాత్మకమైన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్‌కు చెందిన వైద్య నిపుణుల బృందం శిబిరంలో పాల్గొని ప్రజలకు అవసరమైన ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించనుంది. క్యాన్సర్‌కు సంబంధించిన అనుమానిత లక్షణాలను గుర్తించడంతో పాటు, అవసరమైన వారికి తదుపరి వైద్య పరీక్షలు, చికిత్సకు సంబంధించిన సూచనలు అందించనున్నారు. ఎవరెవరు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలి? క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించడం ద్వారా వ్యాధి తీవ్రతను తగ్గించుకునే అవకాశం ఉంటుందని రాహుల్ ప్రదీప్ తెలిపారు. ముఖ్యంగా 30 ఏళ్లు దాటిన మహిళలు పొగాకు ఉత్పత్తులు వినియోగించే వారు, మద్యం అలవాటు ఉన్నవారు కుటుంబం లో క్యాన్సర్ వ్యాధి చరిత్ర ఉన్నవారు శరీరంలో అనుమానాస్పద మార్పులు లేదా లక్షణాలు కనిపిస్తున్నవారు, దీర్ఘకాలంగా తగ్గని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. క్యాన్సర్‌పై అవగాహన ప్రతి ఒక్కరి బాధ్యత క్యాన్సర్ అంటే భయపడాల్సిన వ్యాధి మాత్రమే కాదని, వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి వైద్యుల సలహా మేరకు చికిత్స పొందడం అత్యంత కీలకమని రాహుల్ ప్రదీప్ పేర్కొన్నారు. క్యాన్సర్‌పై ప్రజల్లో అపోహలు తొలగించి, ముందస్తు పరీక్షల ప్రాధాన్యతను తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. "క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండడం మనందరి బాధ్యత. వ్యాధి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ముందుగానే వైద్య పరీక్షలు చేయించుకోవాలి. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి" అని రాహుల్ ప్రదీప్ కోరారు. వైద్య శిబిరంతో పాటు అన్నసమారాధన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరంతో పాటు అదే ప్రాంగణంలో మధ్యాహ్నం 1 గంటకు అన్నసమారాధన కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మాతృమూర్తి మైనేని ప్రసన్న జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమానికి స్థానికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని రాహుల్ ప్రదీప్ విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు.. ముందస్తు పరీక్షలే రక్షణకు తొలి అడుగు అనే సందేశంతో నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని, తమ కుటుంబ సభ్యులు, బంధువులు, పరిచయస్తులకు కూడా సమాచారం అందించాలని నిర్వాహకులు కోరారు.

# ఉత్పత్తిదారుల నుంచి వినియోగదారులకు నేరుగా వస్త్రాలు, ఆభరణాలు

**210 షాపులతో ఉప్పల్‌లో పి హెచ్ టి మార్కెట్ -- ఆగస్టు 16న ఘన ప్రారంభోత్సవం**



**ఉప్పల్,ఆగస్టు14,ప్రజాజ్యోతి** : ఉత్పత్తిదారులు, ముఖ్యంగా చేనేత మరియు వస్త్ర రంగానికి చెందిన తయారీదారులు, తమ ఉత్పత్తులను వినియోగదారులకు నేరుగా అందించాలనే లక్ష్యంతో ఉప్పల్‌లో పి హెచ్ టి మార్కెట్ పేరుతో 210 షాపులతో కూడిన ప్రత్యేక షాపింగ్ మాల్‌ను ఏర్పాటు చేసినట్లు మేనేజింగ్ పార్ట్‌నర్స్ గడ్డం వెంకటేష్, గుజ్జ సత్య వనం నరసింహ, గోషిక కృష్ణ తెలిపారు. పి హెచ్ టి మార్కెట్ గ్రాండ్ ఓపెనింగ్ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మేనేజింగ్ పార్ట్‌నర్స్ గడ్డం వెంకటేష్, గుజ్జ సత్యం, మాట్లాడుతూ, మధ్యవర్తుల వ్యవస్థను తగ్గించి, ఉత్పత్తిదారుల నుంచే నేరుగా వినియోగదారులకు వస్త్రాలు అందుబాటులోకి తీసుకురావడం తమ ప్రధాన ఉద్దేశమని వివరించారు.ఉప్పల్ బస్టాండ్ ఎదురుగా, ఉప్పల్ మెయిన్ రోడ్‌లో ఏర్పాటు చేసిన పి హెచ్ టి మార్కెట్ లో 210 ప్రత్యేక షాపులు ఉండనున్నాయని వారు తెలిపారు. ఒకే ప్రాంగణంలో వివిధ రకాల వస్త్రాలు, చేనేత ఉత్పత్తులు, మహిళలు, పురుషులు, చిన్నారులకు సంబంధించిన వస్త్రాలు, ఫ్యాషన్ మరియు జ్యువెలరీ ఉత్పత్తులు అందుబాటులో ఉండేలా మాల్‌ను రూపొందించినట్లు చెప్పారు.చేనేత, వస్త్ర రంగానికి ప్రత్యేక ప్రాధాన్యం, పి హెచ్ టి మార్కెట్ ప్రధాన లక్ష్యాల్లో ఒకటి చేనేత వస్త్ర ఉత్పత్తిదారులకు ఒక ప్రత్యేక మార్కెట్ వేదికను కల్పించడం అని మేనేజింగ్ పార్ట్‌నర్స్ పేర్కొన్నారు. ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు చేరవేయడం ద్వారా నాణ్యమైన ఉత్పత్తులను సరసమైన ధరలకు అందించే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. వినియోగదారులకు ఒకే చోట విస్తృతమైన ఎంపికలు లభించేలా పి హెచ్ టి మార్కెట్ ను తీర్చిదిద్దామని, కుటుంబ సమేతంగా షాపింగ్ చేసుకునే విధంగా మాల్‌ను అభివృద్ధి చేసినట్లు వివరించారు.వస్త్రాల నుంచి జ్యువెలరీ వరకు

పి హెచ్ టి మార్కెట్ లో పట్టు, ఫ్యాన్సీ, కాటన్ చీరలు, హ్యాండ్లూమ్స్, ఖాదీ, షూటింగ్స్ ఒ షర్టింగ్స్, ఉమెన్స్ వేర్, మెన్స్ వేర్, కిడ్స్ వేర్, హౌజరీ, టైలరింగ్, మ్యాచింగ్, మగ్గం వర్క్స్, ఫ్యాన్సీ జ్యువెలరీ, బంగారు ఆభరణాలు, హోమ్ ఫర్నిషింగ్, హ్యాండీక్రాఫ్ట్స్ తదితర విభాగాలకు సంబంధించిన షాపులు ఉండనున్నాయని తెలిపారు. శ్రీలీల చేతుల మీదుగా గ్రాండ్ ఓపెనింగ్ పి హెచ్ టి మార్కెట్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం ఆగస్టు 16, ఆదివారం ఉదయం 10:30 గంటలకు జరగనుందని, ప్రముఖ సినీ నటి శ్రీలీల ప్రారంభోత్సవానికి హాజరుకానున్నారని మేనేజింగ్ పార్ట్‌నర్స్ తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజలు, వ్యాపారవేత్తలు, వస్త్ర రంగానికి చెందిన ప్రతినిధులు, వినియోగదారులు మరియు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.ఉప్పల్‌లో కొత్త షాపింగ్ గమ్యస్థానం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఉప్పల్ ప్రాంతంలో 210 షాపులతో కూడిన ప్రత్యేక వస్త్ర, జ్యువెలరీ షాపింగ్ గమ్యస్థానంగా పి హెచ్ టి మార్కెట్ ను అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక వినియోగదారులతో పాటు హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే కస్టమర్లకు కూడా విస్తృతమైన షాపింగ్ అవకాశాలను అందించాలన్నది తమ లక్ష్యమని మేనేజింగ్ పార్ట్‌నర్స్ తెలిపారు."ఉత్పత్తిదారుల నుంచి నేరుగా వినియోగదారులకు నాణ్యత, నమ్మకం, సరసమైన ధర"అనే భావనతో పి హెచ్ టి మార్కెట్ ను ముందుకు తీసుకెళ్తున్నామని వారు పేర్కొన్నారు.

# దేశభక్తి పెంపొందేలా హర్ ఘర్ తిరంగా

**బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొప్పు భాష**

**అంబరాన్నంటిన హర్ ఘర్ తిరంగా సంబరాలు**

**మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ**






**యాచారం, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):** ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు మండల కేంద్రంలో అన్ని పాఠశాలల విద్యార్థుల భాగస్వామ్యంతో మండల బిజెపి అధ్యక్షులు జరుప్ల విజయ నాయక్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా సంబరాలు విద్యార్థుల నినాదాలతో అంబరాన్ని తాకాయి. భారత్ మాతాకీ జై అన్న నినాదాలతో మండల కేంద్రంలో మార్మోగగా.. మువ్వన్నెల త్రివర్ణ పతాకాలను విద్యార్థులు చేబుని ' హర్ ఘర్ తిరంగా ' భారీ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొప్పు భాష మాట్లాడారు. ప్రజలు దేశభక్తి మరింత పెంపొందించుకోవడం హర్ ఘర్ తిరంగా ముఖ్య ఉద్దేశమన్నారు. 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ తమ ఇండ్ల పైన జాతీయ జెండాలను ఎగరవేసి సమైక్యతను చాటాలని తెలిపారు. జాతీయ జెండాకు ఉన్న అనుబంధాన్ని వ్యక్తిగత అనుబంధంతో బలోపేతం చేయాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ జాతీయతను చాటేలా ముందుకు రావాలని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచులు కొలను రమాదేవి మల్లారెడ్డి, అంబోజి రమేష్, నీలం ఝాన్సీ రమేష్, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా సహ కోశాధికారి తాండ్ర రవీందర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు నాగని యాదయ్య, ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, ఓబీసీ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు అంబోజి జగదీష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు కొండాపురం నాగరాజు, కుంచారం సందీప్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ నాయకులకు ఎమ్మెల్యే శ్రీగణేష్ అభినందనలు



**బోయిన్ పల్లి, ఆగస్టు 14.(ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ జిల్లా, కంటోన్మెంట్ నియోజకవర్గానికి నూతనంగా ఎంపికైన జిల్లా, నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు, ప్రతినిధులు శుక్రవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే శ్రీగణేష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని సూచించారు.నియోజకవర్గంలోని ఎస్సీ వర్గాల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు నిరంతరం అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు. ప్రజలకు, పార్టీకి మధ్య వారధిగా పనిచేస్తూ ఎస్సీ వర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

# ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి

**ప్రజావాణి నోడల్ అధికారి, ఎంపీడీవో రాధా రాణి**

**సమస్యలను వినతులను అధికారులు దృష్టికి తేవాలి**

**ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి**




**యాచారం, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ జీవో మేరకు ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించి, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో వాటిని పరిష్కరించేందుకు మండల స్థాయి ప్రజావాణి అందుబాటులోకి రానుంది. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటికి త్వరితగతిన పరిష్కారం చూపించేందుకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రజావాణి నోడల్ అధికారి, ఎంపీడీవో రాధా రాణి శుక్రవారం తెలిపారు. ప్రజావాణి ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజలు తమ సమస్యలను, వినతులను సంబంధిత అధికారులు దృష్టికి తేవాలని సూచించారు. ప్రజావాణిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

# వినూత్న రీతిలో 80 స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

**కార్టూనిస్టు రాము తనదైన శైలిలో 80 వ శుభాకాంక్షలు**





**ఉప్పల్ ఆగస్టు 14 ప్రజా జ్యోతి** వినూత్న రీతిలో 80వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన చిత్రకారుడు రాము... ఎల్బీనగర్ కు చెందిన ప్రముఖ చిత్రకారుడు కార్టూనిస్టు నాగార్జునపు రాము తన చిత్రకళ ప్రతిభతో 80 మంది స్వాతంత్ర సమరయోధుల చిత్రాలను పోస్ట్ కార్డు సైజులో పేపర్ పై ఒక్కొక్క చిత్రాన్ని చిత్రించి 80 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు

# శ్రీ నల్ల పోచమ్మ దేవాలయ మరియు విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవశీ

**అతిథులుగా రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు**



**ఉప్పల్,ఆగస్టు14, ప్రజాజ్యోతి** :ఉప్పల్ శాంతినగర్ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం, విగ్రహ, సింహ వాహన, బలిపీఠం శిఖర ధ్వజస్తంభ, ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు శుక్రవారం ముఖ్యఅతిథి గా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు కృపా కటాక్షాలు, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వెంకటరమణ శర్మ,(కన్నయ్య పంతులు) డివిజన్ అధ్యక్షులు, ఈగ ఆంజనేయులు,ముదిరాజ్, తుమ్మల దేవి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మంద మురళి కృష్ణారెడ్డి, అఫ్జల్, ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి, కన్నమైన నరేష్ ముదిరాజ్ నవీన్ గౌడ్, బట్కిరి కుమార్, రంగుల శేఖర్, మోహన్ నాయక్, రేణుక,కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

# చెరుకు లింగయ్య జ్ఞాపకార్థం ఖానాపూర్ పాఠశాలకు టీవీలు,డిజిటల్ బోర్డులు అందజేత

**ఉపాధ్యాయురాలు లత,యంగ్ స్టార్స్ యూత్ సేవలు ప్రశంసనీయం**

**దాతల సేవలపై అభినందనలు తెలిపిన ఖానాపూర్ సర్పంచ్ దుగ్గపురం అనిత శ్రీనివాస్**



**తలకొండపల్లి,ఆగస్టు 14 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని ఖానాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు దివంగత చెరుకు లింగయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు టీవీలు,డిజిటల్ ప్యానల్ బోర్డులను శుక్రవారం విరాళంగా అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు.గ్రామీణ విద్యార్థులకు ఆధునిక విద్య అందించాలనే ఉద్దేశంతో ఈ విరాళం అందజేసినట్లు వారి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు లత తన సొంత ఖర్చుతో పాఠశాలకు మౌలిక వసతులు ఏర్పాటు చేసి,విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పిస్తున్నారు.అదేవిధంగా ఖానాపూర్ యంగ్ స్టార్స్ యూత్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పాఠశాల భవనానికి రంగులు వేయించి ఆవరణను అందంగా తీర్చిద్దారు.వారి సేవాభావాన్ని గుర్తించి గ్రామ సర్పంచ్ దుర్గాపురం అనిత శ్రీనివాస్ ప్రశంశాలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ....దివంగత చెరుకు లింగయ్య గారు సజీవంగా ఉంటే ఇలాంటి సేవలే చేసేవారిని కొనియాడారు.ఆయన కుటుంబ సభ్యులు ఆ స్ఫూర్తిని కొనసాగించడం అభినందనీయమన్నారు.మన ఖానాపూర్ పాఠశాల విద్యార్థులు డిజిటల్ విద్యతో ముందుకు వెళ్లాలని,ప్రతి గ్రామస్తుడు,ప్రతి యువకుడు పాఠశాల అభివృద్ధిలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.ఉపాధ్యాయురాలు లత అంకితభావం,యంగ్ స్టార్స్ యూత్ చేస్తున్న సేవ మిగతా గ్రామాలకు స్ఫూర్తి అని అన్నారు.ప్రభుత్వం ఎన్ని సదుపాయాలు కల్పించినా,స్థానికంగా మనమందరం కలిసి బాధ్యత తీసుకుంటేనే పాఠశాలలు నిజమైన విజ్ఞాన కేంద్రాలుగా మారుతాయి అని సర్పంచ్ అన్నారు.దాతలు,యువత,ఉపాధ్యాయులు,గ్రామస్తులు కలిసి పనిచేస్తే ప్రభుత్వ పాఠశాలలు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనిత శ్రీనివాస్ తో పాటు,ఉప సర్పంచ్ గోపాల్ నాయక్,సెక్రెటరీ రాఘవేందర్,వార్డు సభ్యులు, యువ నాయకులు,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**హాజీపూర్‌లో వైభవంగా ప్రతిష్ఠాపన.. పెద్ద ఎత్తున బోనాలు సమర్పించిన మహిళలు**

**అమ్మవార్ల విగ్రహాల దాత హాజీపూర్ మాజీ సర్పంచ్ ఒంగోన్ బాయి శ్రీనివాస్**

**హాజీపూర్ సర్పంచ్ కావాలి సుజాత రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ**



**యాలాల ఆగస్టు 14: ప్రజా జ్యోతి** యాలాల మండలం హాజీపూర్ గ్రామంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని మైసమ్మ, బోనమ్మ, ఊరడమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. సర్పంచ్ కావాలి సుజాత రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఆడపడుచులు పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. రైతులు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవార్లను ప్రార్థించారు. దీంతో గ్రామంలో భక్తి, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మైసమ్మ, బోనమ్మ, ఊరడమ్మ అమ్మవార్ల విగ్రహాలను హాజీపూర్ మాజీ సర్పంచ్ ఒంగోన్ బాయి శ్రీనివాస్ దాతగా అందజేశారు. గ్రామ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు సహకరిస్తూ అమ్మవార్ల విగ్రహాలను అందించిన శ్రీనివాస్‌ను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో యాలాల్ పిఏసిఎస్ చేర్మెన్ సురేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్ టీపిసిసి ప్రచార కార్యదర్శి కర్ణం పురుషోత్తంరావు మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ బల్ రెడ్డి,హన్మంత్ ముదిరాజ్,గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**తాండూరు పట్టణంలో ఆదిత్య ఆస్పత్రి ప్రారంభం**

**ఎమ్మెల్యేను సన్మానించిన ఆసుపత్రి నిర్వాహకులు**

**తాండూరు ఆగస్టు 14 ప్రజా జ్యోతి** :-వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం సాయిపూర్ రోడ్డు మార్గంలో నూతనంగా నిర్మించిన ఆదిత్య మెటర్నిటీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్వాహకులు డాక్టర్ భీంశెట్టి శరత్ చంద్ర-శ్రావణి దంపతులతో కలిసి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి డాక్టర్ శరత్ చంద్ర, శ్రావణి దంపతులిద్దరికీ అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు కానున్న ప్రధాన విభాగాలతో పాటు పలు వేద మంత్రాల సాక్షిగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూరు ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందించడంతో పాటు మెరుగైన వైద్యం అందించాలని సూచిం చారు. అనంతరం డాక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ తాండూరు పట్టణంలో నూతనంగా ప్రారంభించిన ఆదిత్య మెటర్నిటీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుతో తాండూరు ప్రాంతానికి చెందిన అనేక మంది మహిళలు, గర్భిణులకు ప్రత్యేక వైద్య సేవలు అందించే అవకాశం కల్పించామని చెప్పారు.ప్రసూతి, స్త్రీ వ్యాధుల చికిత్సకు ప్రత్యేక విభాగాలుమల్టీ స్పెషాలిటీ వైద్య సేవలను ఒకే చోట అందించే లక్ష్యం ఆధునిక వైద్య పరికరాలతో మెరుగైన వైద్యం అందించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.తాండూరు పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు.ఆసుపత్రిలో అధునాతన సదుపాయాలతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రణాళిక చేశామని చెప్పారు. అలాగే స్థానికంగా వైద్య సేవలు అందుబాటులో ఉండటం తో హైదరాబాద్ తదితర ప్రాంతాల కు వెళ్లే ఇబ్బందులు తగ్గే అవకాశం ఉందన్నారు.తాండూరు ప్రాంతంలో ఆరోగ్య సేవల అభివృద్ధికి నూతన ఆసుపత్రి దోహదపడనుందని ఆశిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమానికి తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ నీరజబాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, పలువురు కౌన్సిలర్లు,వ్యాపారులు ప్రజాప్రతినిధులు,బంధువులు అభిమానులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రేటర్ పోరులో పార్టీలు...

**హైదరాబాద్ :** తెలంగాణలో అధికార, ప్రతిపక్ష పార్టీలు సంస్థాగతంగా బలోపేతం కావడంపై దృష్టి పెట్టాయి. త్వరలోనే గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పార్టీలు సంస్థాగతంగా బలోపేతం కావాలని నిర్ణయించడం గమనార్హం. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ఇదే వ్యూహంతో ముందుకు సాగుతున్నాయి. వాస్తవానికి.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు క్షేత్రస్థాయిలో బలంగానే ఉన్నాయన్న వాదన ఉంది. బీజేపీకి మాత్రమే హైదరాబాద్ సహా.. కొన్ని జిల్లాల్లో బలం ఉన్నా.. రాష్ట్ర వ్యాప్తంగా వెనుకబడే ఉంది బీజేపీ సంస్థాగతంగా నిలదొక్కుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ముఖ్యంగా పార్టీ పెద్దలు.. వచ్చే ఎన్నికల్లో తెలంగాణను దక్కించుకునేందుకు రెడీగా ఉన్నారు. కానీ, క్షేత్రస్థాయిలో వారి అంచనాలకు అనుగుణంగా కార్యకర్తలు బలోపేతం కావడం లేదు. పార్టీ నాయకుల మధ్య కూడా సఖ్యత కనిపించడం లేదు. ఈ పరిణామాలను సరిదిద్దుకునేందుకు బీజేపీ సంస్థాగతంగా బలోపేతం కావడంపై దృష్టి పెట్టింది. ఈ మేరకు పార్టీ చీఫ్ రామచందర్‌రావు.. చర్యలు చేపట్టారు.ఇక, సంస్థాగతంగా బాగానే ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ లు కూడా.. ఈదిశగానే అడుగులు వేయడం ఏంట నేది చర్చకు దారితీస్తోంది. దీనికి ప్రధానంగా ఒకపార్టీపై మరో పార్టీ చేసుకుంటున్న విమర్శలు.. వేసుకుం టున్న నిందలే కారణమని అంటున్నారు పరిశీలకులు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయడం లేదని, కేసీఆర్ తీసుకువచ్చిన పథకాలను కూడా నీరు గారుస్తోందని, రైతులు ఉసూరుమంటున్నారని.. బీఆర్ఎస్ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్న విషయం తెలిసిందే.

## శ్రీ వారిని దర్శించుకున్న మానసా వారణాసి

**తిరుపతి :** టాలీవుడ్ హీరోయిన్ మానసా వారణాసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆమె ప్రదక్షిణలు చేస్తుండగా కొందరు భక్తులు ఆమెతో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. దీంతో కాస్త ఇబ్బందికి గురైన ఆమె పరుగులు పెట్టారు. అయినా, కొందరు భక్తులు వదలకుండా సెల్ఫీల కోసం హీరోయిన్‌ను వెంబడించారు.చివరకు పరుగు పరుగున కారు వద్దకు చేరుకున్నా కూడా వదలలేదు. ఇబ్బందిగా ఫీల్ అయినా అడిగిన వారందరికీ సెల్ఫీలు ఇచ్చారు మానసా వారణాసి. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొందరు ఫ్యాన్స్ తీరుపై నెటిజన్స్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయానికి ప్రశాంతత కోసం వస్తారని... సెలబ్రిటీలను సెల్ఫీల కోసం ఇలా ఇబ్బంది పెట్టడం కరెక్ట్ కాదంటూ కామెంట్స్ చేస్తున్నారు. కొందరు వ్యక్తిగత భద్రత నియమించుకుంటే బెటర్ అని అంటున్నారు.తెలంగాణకు చెందిన హీరోయిన్ మానసా వారణాసి మోడల్‌గా కెరీర్ ప్రారంభించారు. 2020లో ఫెమినా మిస్ ఇండియా అందాల కిరీటాన్ని అందుకున్నారు. ఆ ఫేమ్‌తో సినిమాల వైపు అడుగులు వేశారు. 2024లో 'దేవకీ నందన వాసుదేవ' మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చారు. ఈ ఏడాది కపుల్ ఫ్రెండ్లీ మూవీతో మంచి హిట్ అందుకున్నారు. ప్రస్తుతం వరుసగా మూవీస్ చేసేందుకు రెడీ అవుతున్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలను పరిశీలించిన గ్రామపంచాయతీ కార్యదర్శి సురేందర్

విద్యార్థులకు నాణ్యమైన భోజనం

విద్యార్థులకు భోజనంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల ఆరోగ్యమే ముఖ్యం





**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఆగస్టు 14** : వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను గ్రామపంచాయతీ కార్యదర్శి సురేందర్ పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని,వంటశాలను,భోజన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.విద్యార్థులకు నాణ్యమైన,రుచికరమైన,పరిశుభ్రమైన భోజనం అందించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు.భోజనం తయారీలో నాణ్యమైన సరుకులను వినియోగించాలని,వంటశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.విద్యార్థుల ఆరోగ్యం,సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని,భోజనం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కార్యదర్శి సురేందర్ గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్పకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల శ్రీనివాస్,జోగు కృష్ణయ్య,రమేష్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి విగ్రహాల ప్రతిష్టాపనలో బోనమెత్తిన హాజీపూర్

శ్రావణమాసంలో వైభవంగా అమ్మవారి విగ్రహాల ప్రతిష్టాపన ఉత్సవాలు






**యాలాల (ఆగస్టు 14) ప్రజా జ్యోతి** యాలాలమండలం హాజీపూర్ గ్రామంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని అమ్మవార్లు శ్రీమైసమ్మ,బోనమ్మ ఊరడమ్మ,విగ్రహాల ప్రతిష్టాపన ఉత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని అమ్మవారి ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.గ్రామానికి చెందిన మహిళలు,భక్తులు పెద్ద సంఖ్యలో మహిళలు బోనాలను ఎత్తుకుని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు.ప్రత్యేక పూజలు,బోనాల ఉత్సవాలతో హాజీపూర్‌లో భక్తిశ్రద్ధలు వెల్లివిరిశాయి,గ్రామంలోని వీధుల్లో భక్తుల సందడి నెలకొంది.ఈ కార్యక్రమంలో అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఉత్సవాలను విజయవంతం చేసేందుకు సర్పంచ్ కావాలి సునీతరాజు,మాజీ సర్పంచులు ఒంగోన్ బాయి శ్రీనివాస్,మల్లేశం నిర్వాహకులు,గ్రామస్తులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పరిగిలో వికసించిన అరుదైన బ్రహ్మ కమలం

చిన్నారి ఆరాధ్య పూజించే పూల తొట్టిలో పూసిన దివ్య పుష్పం -- దర్శించిన కుటుంబ సభ్యుల్లో ఆనందం



**పరిగి, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణ కేంద్రంలోని మాణిక్యం నివాసంలో అరుదైన బ్రహ్మ కమలం పుష్పం వికసించి అందరినీ ఆకట్టుకుంది. ఇంట్లో చిన్నారి ఆరాధ్య ప్రతిరోజూ పూజించే పూల తొట్టిలో ఈ అరుదైన పుష్పం విరబూయడం విశేషంగా నిలిచింది.బ్రహ్మ కమలం సంవత్సరానికి ఒక్కసారి మాత్రమే, అది కూడా రాత్రి సమయంలో వికసించి తెల్లవారేలోపు వాడిపోతుందని చెబుతారు. దీంతో ఈ పుష్పాన్ని ప్రత్యక్షంగా దర్శించడం అదృష్టంగా భావిస్తారు. బ్రహ్మ కమలం వికసించిన దృశ్యాన్ని చూసి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. హిందూ సాంప్రదాయంలో బ్రహ్మ కమలానికి ప్రత్యేక స్థానం ఉందని, ఈ మొక్క ఇంట్లో ఉంటే శుభ ఫలితాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. వికసించిన సమయంలో ఈ పుష్పం నుంచి వెదజల్లే ఆహ్లాదకరమైన సువాసన అందరినీ ఆకర్షించింది. అనంతరం కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి బ్రహ్మ కమలాన్ని దర్శించుకున్నారు. స్థానికులు కూడా ఈ అరుదైన పుష్పాన్ని చూసేందుకు ఆసక్తి కనబరిచారు.



# కులకచర్ల మండల కేంద్రంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర

కుల్కచర్ల మండలం ఆగస్టు 14 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలోహర్ ఘర్ తిరంగా యాత్ర
బాబు జగ్జీవన్ రావు విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ తిరంగా యాత్ర కుల్కచర్ల ప్రధాన చౌరస్తా వరకు ఉత్సాహంగా కొనసాగింది. ఈయాత్రలో పెద్ద సంఖ్యలో, యువత, విద్యార్థులు పాల్గొని జాతీయ జెండాలను చేతబూని దేశభక్తి నినాదాలతో ముందుకు సాగారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సీనియర్ నాయకులు కరణం ప్రహ్లాద్ రావు, ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చారాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ విన్న ఈశ్వరప్ప, దిశా కమిటీ సభ్యులు డాక్టర్ జానకి రామ్ కుల్కచర్ల గ్రామ సర్పంచ్ వర్వాళ్ల అంజిలయ్య, టెలికం అడ్వైజర్ కమిటీ సభ్యులు గణపురం వెంకటయ్య గౌడ్,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండా



ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో బృంగి హరికృష్ణ, ఉప సర్పంచ్ తలారి విజయ్ బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో యాత్రలో పాల్గొన్నారు

# కొండాపూర్ ప్రభుత్వ హాస్పిటల్ లో ఏడు రోజులుగా కరెంట్ లేక రోగులకు తీవ్ర ఇబ్బందులు

**టార్చ్ లైట్ల వెలుతురులో గర్భిణీలు ప్రసవాలు..**

**కనీసం పేపర్లు లేక రోగుల చేతుల మీద రాతలు**

**త్రాగు నీటి సదుపాయం లేక రోగుల ఇబ్బందులు**

**లిఫ్ట్ సదుపాయం లేక బాలింతలు అవస్థలు**

**శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ తీవ్ర ఆందోళన..**







**శేరిలింగంపల్లి, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా పరిధిలోని కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాల లేమిపై భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులు ఎదుర్కొంటున్న కష్టాలపై వారు తీవ్రస్థాయిలో స్పందించారు. కొండాపూర్ ఆసుపత్రికి నిత్యం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వందలాది మంది నిరుపేద,మధ్యతరగతి రోగులు వైద్యం కోసం వస్తుంటారని, కానీ ఇక్కడ ఏడు రోజులుగా కరెంట్ సౌకర్యం లేదని,టార్చ్ లైట్ వెలుతురులో ప్రసవాలు చేస్తున్నారు. కనీసం పేపర్లు లేక గర్భిణీల చేతుల మీద బీపీ,షుగర్ లు రాస్తున్నారు,లిఫ్ట్ సౌకర్యం లేక 3 అంతస్తులు ఎక్కి బాలింతలు ఇబ్బంది పడుతున్నారు త్రాగు నీరు వసతులు లేక రోగులు ఇబ్బంది పడుతున్నారు అని, తక్షణమే ఆసుపత్రిలో మౌలిక వసతులను మెరుగుపరిచి, పేద ప్రజలకు నాణ్యమైన,మెరుగైన వైద్య సేవలు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలే:** బొబ్బా నవతా రెడ్డి...బీఆర్ఎస్ నాయకురాలు,మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ బొబ్బా నవతా రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రి నిర్వహణ, ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక ఎం.ఎల్.ఏ కు ఏడు రోజులుగా కరెంట్ లేదు అన్న విషయం తెలియదా అని,ఎం.ఎల్. ఏ కి పేద ప్రజలంటే ఇంత నిర్లక్షమా అని ప్రశ్నించారు. ఎం.ఎల్. ఏ తక్షణమే స్పందించి, ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి. నిరుపేదలకు కార్పొరేట్ స్థాయికి దీటుగా వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలి. రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదు. సమస్యలు పరిష్కరించని పక్షంలో బీఆర్ఎస్ పక్షాన రోగుల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి,మరబోయిన రవి యాదవ్,మిద్దెల మల్ల రెడ్డి,అల్లఉద్దీన్ పటేల్,మమత,పొట్ట నరేందర్ యాదవ్,విజయ్ కుమార్ రెడ్డి,మొదలగు నాయకులు,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల అభివృద్ధిని పరిశీలించిన హైడ్రా కమిషనర్

**వాటర్ లాగింగ్ పాయింట్లలో చేపట్టిన పనుల తనిఖీ**

**హైడ్రా, మున్సిపల్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటన**







**రాజేంద్రనగర్, ఆగష్టు 14 (ప్రజా జ్యోతి)** నగరంలో చెరువుల అభివృద్ధి పనులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్ర స్థాయిలో శుక్రవారం పరిశీలించారు. అలాగే వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద వరద నీరు సాఫీగా సాగేలా తీసుకున్న చర్యలను తనిఖీ చేశారు. హైడ్రా అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్యతో పాటు హైడ్రా అదనపు కమిషనర్ ఆనంద్ కుమార్ ,ూజా లు పుప్పాల తిరుమల, శ్రీకాంత్, సీఎంసీ అధికారులు, ఇరిగేషన్ అధికారులు హైడ్రా కమిషనర్ పర్యటనలో వున్నారు. నెక్నాంపూర్లోని ఇబ్రహీంబాగ్ చెరువుతో పాటు నానక్ రాంగూడ లోని భగీరథమ్మ చెరువు, తౌతానికుంట, చందానగర్‌లోని గంగారం చెరువు, మదీనాగూడలోని ఈర్ల చెరువు పునరుద్ధరణ పనులు జరుగుతున్న తీరును హైడ్రా కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చెరువుల అభివృద్ధితో పాటే వరద కట్టడికి ఇన్లెట్లు, ఔట్లెట్లు నిర్మాణం శాస్త్రీయంగా ఉండాలని హైడ్రా కమిషనర్ సూచించారు. ఎస్టీపీల నిర్మాణాన్ని కూడా త్వరగా పూర్తి చేసి అభివృద్ధి చేసిన చెరువుల్లోకి శుద్ధ జలాలు వచ్చేలా చూడాలని జలమండలి అధికారులకు సూచించారు.

**చెరువులన్నీ సుందరంగా మారాలి..**

హైడ్రా రెండోదశ అభివృద్ధి చెరువుల చెంత ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. విశాలమైన బండ్‌లు ఏర్పాటు చేసి వాక్‌వేలు, ఓపెన్ జిమ్‌లు, పచ్చిక బైళ్లు, పార్కులు, చిల్డ్రన్ ప్లే ఏరియాలు, అన్ని వయసుల వారు సేదదీరేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇబ్రహీంబాగ్ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోనే అధిక మొత్తంలో మురుగునీటిని శుద్ధి చేసే ఎస్టీపీలను సిద్ధం చేయాలని సూచించారు. భగీరథమ్మ చెరువుకు ఇన్‌లెట్లతో పాటు.. ఔట్‌లెట్లు అభివృద్ధి చేసి చెరువులోకి నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువు చెంత ఉన్న ఎస్టీపీ నీరు చెరువుకు చేరేలా ఏర్పాట్లు చేయాలన్నారు. నానక్‌రామ్‌గూడ ప్రధాన రహదారిపై ఇరువైపులా ఉన్న తౌతానికుంట – భగీరథమ్మ చెరువుల మధ్య అనుసంధానంగా ఉన్న వరద కాలువను పునరుద్ధరించాలన్నారు. ఉర్దూ విశ్వవిద్యాలయం నుంచి పెద్ద మొత్తంలో వచ్చే వరద నీరు తౌతానికుంటకు చేరేలా చూడాలన్నారు. చెరువు మధ్యలో ఉన్న రహదారికి పరిసర కాలనీల నుంచి రాకపోకలు సాగేలా చూడాలని సూచించారు.

**వరద కాలువల పరిశీలన..**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుంచి పెద్దమొత్తంలో వచ్చే వరద అక్కడి రహదారిని ముంచెత్తే పరిస్థితులను అధిగమించేందుకు అక్కడ కొత్తగా నిర్మించిన పైపులైన్ల పనులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. గతంలో ఇక్కడ వరద పెద్దమొత్తంలో రోడ్డుపై నిలిచేదని.. ఈ వరదను రోడ్డు దాటేలా ఏర్పాటు చేసిన పైపుల్లోంచి పోచమ్మకుంటకు వెళ్లేలా చేసిన ఏర్పాట్లతో వరద ముప్పు తప్పిందని హైడ్రా డీఎఫ్‌వో గౌతమ్, ఎస్ ఎఫ్‌వో దత్తు కమిషనర్‌కు వివరించారు. బయోడైవర్సిటీ, మల్కం చెరువు పరిసరాల్లో గతంలో వరద ముంచెత్తే ప్రాంతాలను పరిశీలించారు. అక్కడ ఎశీఇ డ్రైన్ల నిర్మాణ పనులను ఎఎఎ అధికారులతో కలసి పరిశీలించారు. ఖాజాగూడ, మల్కం చెరువు వద్ద ఇన్లేట్లలో పూడిక తీయడంతో పాటు ఎశీఇ డ్రైన్లను సిద్ధం చేయడంతో వరద ముప్పు తప్పిందన్నారు.

# తుంకులుగడ్డలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన

**చిన్నారుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కౌన్సిలర్ హబీబున్నిసా అయ్యూబ్‌కు స్థానికుల అభినందనలు**





**పరిగి, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపాలిటీ 8వ వార్డు పరిధిలోని తుంకలుగడ్డలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు కోసం స్థలాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా 8వ వార్డు కౌన్సిలర్ హబీబున్నిసా అయ్యూబ్, సీడీపీఓ మహిరున్నిసా, సూపర్‌వైజర్ సింధు కలిసి ప్రతిపాదిత స్థలాన్ని సందర్శించి అవసరమైన వివరాలను పరిశీలించారు.
తుంకలుగడ్డ ప్రాంతంలో నివసిస్తున్న పేద కుటుంబాలు, గర్భిణీలు, బాలింతలు అలాగే చిన్నారులకు అంగన్వాడీ సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కేంద్రం ఏర్పాటు కోసం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి అంగన్వాడీ కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తున్న కౌన్సిలర్ హబీబున్నిసా అయ్యూబ్‌ను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, పవర్, వడ్డె అంజి, శివాజీ, మహబూబ్, సోమ్లా, పవన్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# వేడుక కన్వెన్షన్ గ్రాండ్ ఓపెనింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,ఆగస్టు14,ప్రజాజ్యోతి:** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం రామలింగంపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వేడుక కన్వెన్షన్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరై, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్వెన్షన్‌ను ప్రారంభించి నిర్వాహకులు బొల్లంపల్లి వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వెడుకా కన్వెన్షన్ ఆధునిక సౌకర్యాలతో ప్రజలకు అందుబాటులోకి రావడం సంతోషకరమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ నూతన సంస్థ విజయవంతం గా కొనసాగాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,నాయకులు, ఆహ్వానితులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ వి నగర్లో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం

**డ్రైనేజీ సమస్యకు నాలుగు లక్షల అరవై వేలు**

**తాగునీరు పైపులైను అభివృద్ధికి లక్ష రూపాయలు**

**శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**





**ఉప్పల్,ఆగస్టు14, ప్రజాజ్యోతి** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్వీ నగర్ కాలనీ లో నెలకొన్న భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా, 4 లక్షల 60 వేల రూపాయలతో డ్రైనేజి పనులకు, ఒక లక్ష రూపాయలతో తాగునీరు పైప్ లైన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అనంతరం ఎస్వీ నగర్ కాలనీ భవాని నగర్ కాలనీలో నెలకొన్న పలు డ్రైనేజి,రోడ్డు సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దశల వారిగా అన్ని సమస్యలను పరిష్కరిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమం లో జలమండలి మేనేజర్ రోహిత్ స్థానిక కాలనీ అధ్యక్షుడు నెమలి రవి, సీతాల వీరస్వామి, నెమలి శ్రవణ్, చారి, సుధాకర్ రెడ్డి, కర్రె శంకర్, చంద్రకాంత్, శ్రీనివాస్ రెడ్డి నాయకులు చిగుళ్ల శ్రీనివాస్, తండా వాసుగౌడ్, కుంటి కృష్ణ, తిగుళ్ల శ్రీనివాస్, అల్లాడి కృష్ణయాదవ్, దయాకర్ రెడ్డి, జబ్బార్, నాగరం బాబు, ఉస్మాన్, బెల్లం బక్కయ్య, శ్రవణ్ రెడ్డి, గణేష్, శ్రీశైలం, శ్రీకాంత్, గణేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com